సోమవారము, 28 మార్చి, 1994.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది.)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు

వినియోగదారుల సంఘాలు

236-

*9213-సర్వశ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ) కె. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు), శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఎచ్చెర్ల):- పౌరసరఫరాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వినియోగదారులకు సహాయం చేసేందుకై ప్రభుత్వం వినియోగదారుల సంఘాలను ఏర్పరచినదా; అయినచో, వాటి సంఖ్య ఎంత;

(ఆ) 1-11-1990 నుంచి ఇప్పటివరకు స్వీకరించిన కేసులు, పరిష్కరించిన కేసుల వివరాలెవ్వి?

పౌరసరఫరాల శాఖామంత్రి (శ్రీ పి. జనార్థనరెడ్డి):- (అ) రాష్ట్రప్రభుత్వం పూర్తికాలి ప్రాతిపదికమీద రాష్ట్రకమీషన్, జిల్లా ఫోరంలను ఏర్పాటుచేసింది. రాష్ట్రకమీషన్ హైదరాబాదులో ఉంది. అన్ని 23 జిల్లాల ఫోరంలు జిల్లా ప్రధాన కార్యస్థానాలలో ఉన్నాయి.

(ఆ) 1.11.1990 నుండి 31.3.1994 వరకు గల కాలంలో జిల్లా ఫోరంలలో 51,123 కేసులు దాఖలుకాగా, వాటిలో 38,754 కేసులను పరిష్కరించడమయింది. అదే కాలంలో రాష్ట్రకమీషన్‌లో 991 కేసులు దాఖలుకాగా వాటిలో 219 కేసులను రాష్ట్ర కమీషను పరిష్కరించింది. అదే మోస్తరుగా జిల్లా ఫోరంల ఉత్తరువులపై 2,056 అప్పీళ్లు రాష్ట్రకమీషనులో దాఖలుకాగా వాటిలో 1,084 అప్పీళ్లను పరిష్కరించడమయింది.

*An asterisk before the name indicates confirmation by the mber.

శ్రీ గుం. రఘుమారెడ్డి:– అధ్యక్షా, డిస్ట్రిక్ట్ ఫోరమ్స్ రాష్ట్రంలో ఉన్నాయి. కేంద్ర హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్నాయి 38,754 కేసుల్ని పరిష్కరించడం జరిగిందని మంత్రిగారు అన్నారు. అయితే నేను మనవిచేసేది ఏమిటంటే చాలావరకు డిస్ట్రిక్ట్ ఫోరమ్స్ నామమాత్రంగానే పనిచేయడం జరుగుతోంది. ఈనాడు వీయ్యం మొదలుకొని అసలు కల్తీలేని వస్తువంటూలేదు. అయితే ఇలాంటి కేసుల్ని సామాన్య మానవుడు ఫోరం దృష్టికి తెచ్చే విధంగా సులభతరమైన మార్గం ఉండాలి. అసలు మరొక విషయం ఏమిటంటే కన్‌జ్యూమర్ ప్రొటక్షన్ ఫోరం అనేది ఒకటి ఉందనే, అది తమ రెస్పాన్సిబిలిటీకు వస్తుందనీ సామాన్య ప్రజానీకానికి తెలియవిధంగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించవలసిన అవసరం ఉంది. ఆ బాధ్యతను ప్రభుత్వం ఆరోపిస్తుందా? ఇక మరొక విషయం ఏమిటంటే చాలా ప్రాంతాలలో కేసులను అసలు ఎంక్వైరీ కూడా తీసివేసిన పరిస్థితులు ఉన్నాయి. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ఈ ప్రశ్నలకు సమాధానం చెపితే మరిన్ని పార్టిసిపేట్ క్వశ్చన్స్ అడుగుతాము.

శ్రీ వి. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, అలాంటిదేమీ లేదు. అలాంటిదేమైనా ఉంటే వారు మా దృష్టికితెస్తే పరిశీలిస్తాము. చాలాచోట్ల డిస్ట్రిక్ట్ ఫోరమ్స్‌కు పెద్దసిడింట్లను నియమించడం జరిగింది. రెండు, మూడు జిల్లాలలో మాత్రం కాలేదు. అక్కడ కూడా అతి త్వరలోనే నియామకాలు జరుగుతాయి. వారు కేసులను ఎంక్వైరీచేయకుండానే చింపి వేస్తున్నారన్నారు. అలాంటిదేమైనా ఉండి నా దృష్టికితెస్తే పరిశీలించి చర్య తీసుకొంటాను.

శ్రీ యం రఘుమారెడ్డి:– వారి పరిధిని విస్తరించడానికి...

శ్రీ వి. జనార్ధనరెడ్డి:– కన్‌జ్యూమర్ ప్రొటక్షన్ ఆక్ట చాలా ఎఫెక్టివ్‌గా అమలు జరుగుతోంది దీని గురించి పబ్లిసిటీ చేసి ఎక్కడైనా కన్‌జ్యూమర్ ఎఫెక్ట అవుతే చర్య తీసుకోవడం జరుగుతోంది. దానికి కావలసిన పబ్లిసిటీ కూడా ఇవ్వడం జరుగుతోంది.

శ్రీ యం. రఘుమారెడ్డి:– రేబీ కాంట్రాక్ట పేరుపై నాసిరకం కరెంటు మోటార్లను ఇచ్చిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అదేవిధంగా గుంటూరు జిల్లాలో నాసిరకం పురుగుమందులు, కల్తీ పురుగుమందులు ఇచ్చినట్టు ఫోరం దృష్టికి వచ్చింది. దానిపై ఏమి చర్య తీసుకొన్నారు? సబ్‌మర్సిబుల్ కరెంట్ మోటార్లు నాసిరకంవి ఇచ్చారు. అదే విధంగా వాసిరకం పురుగుమందులు, కల్తీ పురుగుమందులు ఇస్తున్నట్టు చాలాసార్లు పేపర్లలో చూస్తున్నాం. కాబట్టి ఈ విషయంలో తీసుకొన్న చర్యలేమిటో వివరంగా చెప్పాలి.

శ్రీ వి. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, అలాంటివి ఏమైనా ఉంటే వారు మా దృష్టికి తెస్తే చర్య తీసుకొంటాము. చాలామటుకు ఎలక్ట్రిసిటీ బిల్లుల విషయంలోగాని....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్కెకల్):– కల్తీ పురుగుల మందులగురించి కూడానా?

శ్రీ వి. జనార్ధనరెడ్డి:– అలాంటివి కూడా ఫోరం దృష్టికి తీసుకువెడితే వారు చర్య తీసుకొంటారు.

శ్రీ యం. రఘుమారెడ్డి:– గుంటూరు కేషయం మీ దృష్టికి వచ్చిందా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– నా దృష్టికి రాలేదు. కేసు కిసుం ప్రసాద్ వెయ్యమంటాను.

శ్రీ బి. సీతారాం (శ్రీముదాలవలస).– అధ్యక్షా, వినియోగదారుల కలలతో జిల్లా సభ్యులను నియమించేటప్పుడు ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శక సూత్రాలు ఏమిటో తెలియజేస్తారా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, కన్జ్యూమర్ ఫోరం మెంబర్ కావాలనుకొనే వారిని కమిటీ సెలక్ట్ చేస్తుంది. సేవా కమిషన్ ఛైర్మన్ దానికి ఛైర్మన్‌గా, లా ఆఫీసర్ మరియు సివిల్ సప్లయిస్ కమీషనర్ మెంబర్స్‌గా ఉండి సెలక్ట్ చేస్తారు. వారి వారి అనుభవాలను బట్టి తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ టి. సీతారాం:– ప్రజా ప్రతినిధులనుగానీ, సంఘ సేవకులనుగానీ వినియోగదారుల ఫోరంలో చేర్చుకోవాలనే ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– అలాంటి వారినే తీసుకొంటాము.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):– అధ్యక్షా, దేశంలో వినియోగదారులు చాలా మోసపోతున్నారనేది అందరికీ తెలిసిందే. దానికి సంబంధించిన కన్జ్యూమర్ ప్రొటక్షన్ ఆక్టును సెలెక్ట్ కమిటీకి పంపారు. అందుకు ప్రభుత్వాన్ని అభినందించాలి. అలాగే పత్రికలవారు కూడా వినియోగదారులను ఎడ్యుకేట్ చేయడానికి చాలా వ్యాసాలు వ్రాస్తున్నారు. అందుకు పత్రికవారిని కూడా అభినందిస్తున్నాను. కానీ ప్రభుత్వం నుంచి స్పందన లేదు. ఈ రోజున ప్రజల్ని ఎడ్యుకేట్ చేయవలసిన ఆవశ్యకత ఉంది. ఎందుకంటే ఈ రోజున ప్రతి కన్జ్యూమరూ మోసపోతున్నారు. ఇందులో ప్రజలే కాదు. మీరే కదు. ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లూ, మినిస్టర్స్‌కూడా ఉన్నారు. సరకులకు సంబంధించి సర్వేలెయింగ్‌గానీ, నాణ్యతగానీ ఉండడంలేదు. అందువల్ల నేను మమమేసేది ప్రతీవారికీ మోటివేట్ చేయడానికి చర్యలు తీసుకోవాలి. గ్రామీణ ప్రాంతాలలో, మారుమూల ప్రాంతాలలోకూడా ప్రజల్ని ఎడ్యుకేట్ చెయ్యాలి. ఈ విధంగా కన్జ్యూమర్ ప్రొటక్షన్ ఫోరమ్స్ ఉన్నాయని వారికి తెలియాలి. కాబట్టి అందుకు చర్య తీసుకొంటారా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్టు దీనికి పబ్లిసిటీ ఇవ్వడంలో చర్యలు తీసుకొంటూనే ఉన్నాం. కన్జ్యూమర్ ప్రొటక్షన్ ఆక్టు చేసింది 1986లో వచ్చింది. మన స్టేట్‌లో 1987లో రూల్స్ ఫ్రేమ్ చేయడం జరిగింది. 1988లో ఇవి పార్ట్ టైంగా ఉన్నాయి, 1991 నవంబర్ 15వ తేదీనుంచి నాలుగు జిల్లాలలోనే ఫోరమ్స్‌ను ఫుల్ టైం ఫోరమ్స్‌గా చేయడం జరిగింది. అవి హైదరాబాదు, కృష్ణా, నెల్లూరు, కరీంనగర్ జిల్లాలలోని ఫోరమ్స్. తరువాత 16-7-93న మిగతా 16 జిల్లాలలో కూడా ఫుల్ టైం కన్జ్యూమర్ ఫోరమ్స్‌నుచేయడం జరిగింది. అవి ఖమ్మం, గుంటూరు, వెస్ట్ గోదావరి, ప్రకాశం, విశాఖపట్టణం, ఈస్ట్ గోదావరి.

(అంతరాయం)

శ్రీ కె. ఎర్రంనాయుడు:– అది మాకు తెలుసు. కానీ----

(ఇంటరప్షన్)

8·40 శ్రీ కె· ఎర్రన్నాయుడు:– నేను కోరేది ఏమిటంటే···

ఉ·

శ్రీ పి· జనార్ధనరెడ్డి.– అన్ని కోర్టులు ఫుల్‌టైమ్ ఉన్నాయి·

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– పినియోగదారులు చాలా అన్యాయానికి గురి అవుతున్నారు· మధ్యపాననిషేధం గురించి ప్రభుత్వం కొంత బడ్జట్‌ను కేటాయించి ప్రచారం ఏవిధంగా చేస్తున్నదో, అలాగే మీరు దీనికి కూడా కేటాయించి వినియోగదారులను మోటివేట్‌చేయాలి· లేకపోతే స్క్రీనింగ్ యాక్ట్ పెట్టుకుంటే లాభము ఏమిటి? ఎవరు అయినా సరే, ఒక కన్‌స్యూమర్ ఒక వస్తువును కొనేటప్పుడు అన్యాయం జరిగితే ఫోరమ్‌కు పోవాలని, లేచూన్‌కు, అన్‌ఎడ్యుకేటెడ్‌కు తెలిసేటటువంటి బాధ్యత తీసుకుంటే, ఆ యాక్ట్ తాలూకు పిలువ బాగుంటుందని నా అభిప్రాయం· అది లేనప్పుడు యాక్ట్ ఉపయోగం ఏమిటి?

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు(పుత్తూరు):– సార్, 1989లో కొన్ని కమిటీలను వేయడం జరిగింది· యాక్ట్ ప్రకారం 5 ఏళ్ళ పదవీకాలం· మధ్యలోనే యూనిలేటరల్‌గా కొన్ని కమిటీలను రద్దు చేయడం జరిగింది· ఎందుకు అలా చేశారు? చట్టప్రకారం 5 సంవత్సరాలు వుంటే, ఎందుకు కొత్త కమిటీలను వేశారు? ఎందుకు వేయాల్సి వచ్చింది?

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– ఎక్కడ వేశారో చెప్పమనండి?

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:– కృష్ణాజిల్లా మరియు 7–8 జిల్లాలలో తెలుగు దేశంవారు వేశారు అనే పేరుతో వారి పదవీకాలం కాకముందే యీ కమిటీలను రద్దు చేయడం జరిగింది· యాక్ట్‌ప్రకారం ప్రభుత్వానికి రద్దుచేసే అధికారం లేదు· ఇల్లీగల్‌గా రద్దు చేయడం జరిగింది· వారు కోర్టుకుపోయి స్టే తెచ్చుకున్నారు· అయినప్పటికీ కూడా ప్రభుత్వం యివ్వకుండా వారికి కావలసిన మనుషులను వేయడం జరిగింది· రాజకీయంగా చేశారు·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, అది, అప్పటివరకు పార్ట్‌టైమ్ ఫోరమ్ వుండేది· యిప్పుడు ఫుల్‌టైమ్ ఫోరమ్స్‌గా మార్చడం జరిగింది·

మిస్టర్ స్పీకర్:– సజెషన్స్ తీసుకుని, అది ఏదైనా వుంటే చేయండి?

(ఇంటరప్షన్స్)

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:– సార్, ఇంతకుముందు కూడా వేసిన ఫోరమ్ టైమ్ 5 సంవత్సరాలు చేయాలి· యూనిలేటరల్‌గా – అబ్‌రప్ట్‌గా ఎందుకు తీసివేయాల్సి వచ్చింది? కొన్ని జిల్లాలలో చేశారు· కొన్ని జిల్లాలలో చేయలేదు· ఆ విధంగా ఎందుకు చేశారు?

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, వారు చెప్పింది కొన్ని జిల్లాలలో వేసింది, కొన్ని జిల్లాలలో వేయలేదంటే, ఆ జిల్లా మెంబర్స్‌ను బట్టి చేసి, ఏ విధంగా చేయాలో ఆ విధంగా చేయడం జరిగింది· అది నేను కనుక్కుంటాను· తరువాత వారికి సమాచారము యిస్తాను· శ్రీ కె· ఎర్రన్నాయుడుగారు చెప్పిన దానికి, దేశంలో వుండే కౌన్సిల్స్‌లో 50 శాతం మన రాష్ట్రంలో వున్నాయి· దాంట్లో, ప్రభుత్వం తరఫున పబ్లిసిటీ రేడియో, టి·వీల ద్వారా యివ్వడం జరుగుతున్నది·

సోమశిల ప్రాజెక్టు క్రింద భూసేకరణకు నిధుల వినియోగం

237–

*9501–సర్వశ్రీ వి· శివరామకృష్ణారావు(బద్వేల్), జె·కె· రెడ్డి (నెల్లూరు):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సోమశిల ప్రాజెక్టుకు భూములను సేకరించడానికిగాను ఇరవై ఒక్క కోట్ల రూపాయలను కేటాయించిన విషయం, అవి 1994 మార్చిలోగా ఖర్చు చేయవలసియున్న విషయం వాస్తవమేనా?

(ఆ) సదరు మొత్తం సొమ్ము విడుదల చేసినారా; లేనిచో దానికిగల కారణాలేవి?

ముఖ్యమంత్రిగారి తరపున వాణిజ్యపన్నుల శాఖమంత్రి (శ్రీ కుడుపూడి ప్రభాకర రావు):– (అ) లేదండీ·

(ఆ) సోమశిల ప్రాజెక్టు 2వ దశ క్రింద భూసేకరణ నష్టపరిహారం చెల్లింపు నిమిత్తం 1993–94 సంవత్సరానికి రూ·18·00 లక్షల బడ్జెటు కేటాయింపుకుగాను, రూ·1000 లక్షల మొత్తాన్ని వాస్తవంగా విడుదల చేయడమవుతున్నది· 1995, జూన్ నాటికి మద్రాసుకు మంచినీటిని సరఫరా చేయాలనే, ప్రభుత్వ వాగ్దానాన్ని నెరవేర్చడానికి అంతేగాకుండా, పాక్షికంగా సాగునీటి సౌకర్యాలను సమకూర్చడానికి తప్పనిసరిగా అవసరమయిన నీటిని సోమశిల ప్రాజెక్టులో నిల్వ చేయాలన్న ఉద్దేశంతో, ఈ ప్రాజెక్టుకు అదనపు బడ్జెటు కేటాయింపును చేయడమయింది·

డాక్టర్ వి· శివరామకృష్ణారావు:– మంత్రిగారు వాస్తవాన్ని చెప్పి 10 కోట్ల రూపాయలు మాత్రమే రిలీజ్ చేశారన్నారు· ఫిబ్రవరి లేదా, మార్చి ఎండింగ్‌లో రు·10 కోట్ల విడుదల చేశారు· భూసేకరణకు యిచ్చిన డబ్బు ఖర్చు చేయడానికి కావలసిన మౌలిక సదుపాయాలు, ఇంజనీరింగు స్టాఫ్ రెవిన్యూ స్టాఫ్,లేకుండా కేవలం మా అందరి ప్రోద్బలంతో, మా డిమాండు ప్రకారం ముఖ్యమంత్రిగారు 10 కోట్ల రిలీజ్ చేశారు· అది చెందవలసిన వ్యక్తులకు చెందకుండా పోయే పరిస్థితులు ఉన్నాయి· కాబట్టి, యీ 10 కోట్లను యీ మార్చిలోగా ఖర్చుచేయాలి· మార్చి ముగియడానికి మూడు, నాలుగు రోజులు మాత్రమే ఉన్నాయి· దీనికి సంబంధించి అనేక సందర్భాలలో నేను లెటర్స్ వ్రాశాను· ఇంజనీరింగు స్టాఫ్, రెవిన్యూ సిబ్బంది స్పెషల్ డిప్యూటీ కలెక్టరును ఎప్పటిలోగా వేస్తారు? భూసేకరణ నిమిత్తం యివ్వవలసిన డబ్బు ఎప్పటిలోగా యివ్వగలుగుతారు? దయచేసి మంత్రిగారు చెప్పుతారా?

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన నిర్ణయంతో ఏమి అయినాసరే 1995 నాటికి మద్రాసుకు నీరు అందించాలనేటటువంటి ఉద్దేశ్యంతో రు·10కోట్ల 1993–94లో కేటాయింపు చేయడం జరిగింది· స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగారిని వేస్తే ఆయన ఇంకా చేరలేదు· త్వరలో ఆ పోస్టును ఫిలప్ చేయడం జరుగుతుంది· అలాగే, ఇంజనీరింగు సిబ్బందికి మాత్రం కొరతలేదు· Even, if it is there, definitely, it is going to be completed because the Government

has got a commitment to supply water at any cost, to Madras. We will stand by the commitment.అలాగే మిగతాడబ్బు ఎప్పటిలోగా యిస్తారని అన్నారు· ఒక ఫేజ్డ్ మ్యానర్‌లో ఫెనాగ్నియల్ ఇయర్‌వైజ్. 1993–94లో 16 కోట్లు, 1994–95లో 27 30 కోట్లు, 1995–96లో 16·20 కోట్లు; 1996–97లో 4 కోట్లు, 1997–98లో 4 కోట్లు; 1998–99లో 2 కోట్లు, 2000 ఇయర్‌లో 2 కోట్లు; యీ ప్రకారంగా మిగతా కార్యక్రమం చేపట్టాలనే పట్టుదలతో ప్రభుత్వం ఉన్నది

శ్రీ సిహెచ్ విరల్‌రెడ్డి (నెల్లూరు):– అధ్యక్షా, సోమశిల ప్రాజెక్టు రెండవ దశ క్రింది ఎన్ని ఎకరాల భూమి సేకరించారు· రు·10 లక్షలు విడుదల చేసినట్లు వున్నది సేకరించిన భూమి విలువ ఎంత? రిలేట్‌చేసిన డబ్బు ఎప్పటిలోగా వారికి నష్టపరిహారం క్రింద చెల్లించడానికి చర్యలు తీసుకుంటారు? ఆ వివరాలు దయచేసి చెప్పండి?

8 5గ శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– అధ్యక్షా, సోమశిల ప్రాజెక్టు సుమారుగా 330
ఉ· కాంటూర్‌దాకా ఫుల్ రిజర్వాయర్‌కు నీరు ఉంటుంది· కడప డిస్ట్రిక్ట్‌లో సుమారుగా 55వేల 538 ఎకరాలను ముంచుతుంది· సుమారుగా 22,263 ఇళ్లు కానీ లేకపోతే ఇతరమైన స్ట్రక్చర్స్ కానీ 96 గ్రామాలలో మునిగిపోవడం జరుగుతుంది ఇంతవరకు అక్విజిషన్ 315 కాంటూర్‌దాకా మాత్రం మనం చేశాము· 46 విలేజెస్‌ను వెకేట్ చేయించాము ఇంతవరకు 49 కోట్ల రూపాయల కాంపెన్‌జేషన్ చెల్లించడం జరిగింది 1995వ సంవత్సరంలో మద్రాసు రాష్ట్రానికి నీరు యివ్వడం అలాగే ఆన్ ద వే కొంత వ్యవసాయానికి కూడా నీరు యివ్వాలనే సంకల్పంతోటి కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది· సెకెండ్ ఫేజ్ కాస్ట్ రు·77 కోట్లు లవుతుంది·

శ్రీ జీ· ముద్దుకృష్ణమనాయుడు:– అధ్యక్షా, ఈ సోమశిల ప్రాజెక్టే కాదు, జిల్లాలోచిన్న నీటిపారుదల ట్యాంక్స్ వేశారు· అదేవిధంగా మిగతా మేజర్ ఇరిగేషన్ ట్యాంక్స్ కూడా చాలా వున్నాయి· వాటి క్రింద ల్యాండ్ కాంపెన్సేషన్ యివ్వడానికి యేళ్ళ తరబడి అవుతున్నది అన్ని ప్రాంతాలలోను ల్యాండ్ కంపెన్సేషన్ యివ్వడానికి ప్రభుత్వం ఏమయినా టెమ్‌బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకున్నదా?

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– ఇప్పుడే మనవిచేశాను· టెమ్‌బౌండ్ ప్రోగ్రామ్‌లోనే ఫెనాన్సియల్ రిక్వయర్‌మెంట్స్ అన్ని చేసుకుని 1993–94వ సంవత్సరం రు 16 కోట్లు 1994–95వ సంవత్సరం రు·27·30 కోట్లు, 1995–96వ సంవత్సరం రు·16·20 కోట్లు 1996–97వ సంవత్సరం రు·4 కోట్లు, 1997–98వ సంవత్సరం రు·4 కోట్లు, 1998–99వ సంవత్సరం రు·2 కోట్లు, 1990–2000 సంవత్సరం రు· 2 కోట్లు ఇలాగ ఒక ఫేజ్డ్ మ్యానర్‌గా– It is because of the financial constraints and limited resources. Because of the commitment, at any cost, we have to see to give water to Madras. At the same time, on the way we have to give water for irrigation purposes also.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– శ్రీశైలం ప్యాకేజ్‌కు క్రింద ముంపు అయిన వారికి ఏ విధంగా పేమెంట్ చేస్తున్నారో అదేవిధంగా నోమశిల ప్యాకేజ్‌కు క్రింద ముంపుకు గురి అయిన వారి విషయంలో కూడా లోక్‌అదాలత్ వేసి త్వరగా పేమెంట్ చేయడానికి ప్రయత్నం చేస్తారా?

Sri Kudupudi Prabhakhara Rao:– We are trying our level best to do it.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– ప్రభుత్వం ఇచ్చిన ఎమౌంట్ చాలదు. ఇంకా ఎక్కువ ఎమౌంట్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా? కర్నూల్ జిల్లాలో శ్రీశైలం ప్యాకేజ్‌కు ముంపు విషయంలో ప్రధానమంత్రిని పిలిపించి రు 40 కోట్లు యివ్వడానికి ప్రపోజల్స్ పెట్టారు గదా, అదేవిధంగా నోమశిల ప్యాకేజ్‌కు ఏరియాలో ముంపుకు గురి అయిన వాళ్లకు కూడా ఈ విధమైన కాంపెన్సేషన్ విషయంలో త్వరగా ప్రాసెస్ పూర్తి చేయడానికి ఏమయినా చర్యలు తీసుకుంటారా?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు.– మీ సజెషన్స్‌ను తప్పకుండా పరిశీలన చేయడానికి ప్రయత్నం చేస్తాము.

డాక్టర్ వి. శివరామకృష్ణారావు:– మంత్రిగారు ఒక ముఖ్య విషయం గమనించాలి ఇంజనీరింగ్ స్టాఫ్ లేదంటే, ఎలాగైనా మద్యాసుకు నీరు ఇస్తూ, వాక్షికంగా పొగు పారుదలకు కూడా నీరు ఇస్తామని అంటున్నారు. నేను మనవిచేసేది ఏమిటంటే ఈ డబ్బు వాల్యుయేషన్ వేసేదానికి కూడా ఇంజనీరింగ్ స్టాఫ్ బేసికల్‌గా అక్కడ అవసరం ఉన్నది. ఆ ఇంజనీరింగ్ స్టాఫ్ లేదు. స్టాపింగ్ పాట్రన్ యివ్వకుండా కేవలం ముఖ్యమంత్రిగారి దయా దాక్షిణ్యాలతో రు. 10 కోట్లు తీసుకురాగలిగినా కూడా దానికి ఖర్చు పెట్టుకోలేని దురదృష్టకర పరిస్థితులలో వున్నాము. ఆ విషయం మేము అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా ఎలాంటి చర్య తీసుకోలేదు. వాక్షికంగా మద్యాసుకు నీరు యివ్వాలనే ఉద్దేశ్యంతో వున్నాం అంటున్నారు. దానికి అభ్యంతరం లేదు. ఈ మార్చి నెలలోగా ఖర్చు పెట్టాలని రు.10 కోట్లు ఇచ్చారు ఇక మార్చి నెల 5 రోజులే ఉన్నది. ఇప్పటికి ఎంత డబ్బు ఖర్చుపెట్టారు? మిగిలిన డబ్బు ఎంత?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– అధ్యక్షా, స్టాఫ్ పాట్రన్ ఫిలప్ చేయడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. కొన్ని ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్ వున్నాయి. ఆ విషయం గౌరవసభ్యులకు తెలుసు. సభలో మాట్లాడే విషయం కాదు. అన్ని విషయాలలోను సభ్యులు సహకరించాలి. The Commitment will be honoured at any cost. It is more than an obligation on the part of the Government. It is not a question of mercy or something else. దయాదాక్షిణ్యాలు అంటున్నారు. ఏ ప్రభుత్వం దయాదాక్షిణ్యం కాదు. కాబట్టి తప్పకుండా అన్ని కమిట్‌మెంట్స్ చేయాలనే ఉద్దేశ్యంతోనే చేస్తున్నాము. ఈ ముఖ్యమంత్రిగారు అయన చేయగలిగింది మాత్రమే చెబుతున్నారు. ఆయన చేయలేనిది ఖచ్చితంగా చేయలేమని చెబుతున్నారు. We have to repose confidence in his word of honour of what he has given on the floor of the House.

Dr. V. Sivaramakrishna Rao:- We have got confidence in the Hon'ble Chief Minister. When the amount is going to be spent? What are the steps that the Hon'ble Minister is going to take?

Sri Kudupudi Prabhakhara Rao:- At the earliest possible convenience the amount will be spent.

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:– లాండ్స్ ముంపుకు గురి అయ్యాయి· వాళ్ళు తిండి లేకుండా బాధపడుతున్నారు· ఈ రోజు రు·1700 కోట్లు సప్లిమెంటరీ బడ్జెట్ పెట్టారు· లాస్ట్ యియర్ మనం ఇదే అసెంబ్లీలో బడ్జెట్ పాస్ చేస్తే దానికన్నా అదనంగా రు· 1700 కోట్లు ఖర్చుపెట్టి రీ అడ్జస్ట్‌మెంట్ చేసి అసెంబ్లీలో చరిత్ర సృష్టించారు· ఆ విధంగానే ఈ పేద రైతాంగాన్ని ఆదుకోడానికి సత్వరమే ఏమయినా కాంపెన్సేషన్ ఇస్తారా?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– వీలయినంత త్వరలోనే చర్యలు తీసుకోవడం జరుగుతుంది· అలాగే ఈ సంవత్సరం ఇచ్చే బడ్జెట్ కూడా ఈ సంవత్సరం మార్చినెల ఎండింగులోనే ఖర్చుపెట్టడం జరుగుతుంది·

విశాఖపట్టణంజిల్లా చినగదిలి మండలంలోని కొన్ని ప్రాంతాలను విశాఖపట్టణం నగరపాలక సంస్థలో విలీనం చేయుట·

238–

*9474–(వెబ్)– శ్రీ జి· గురునాధరావు (పెందుర్తి):– పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విశాఖపట్టణం జిల్లా చినగదిలి మండలంలోని కొన్ని ప్రాంతాలను విశాఖ పట్టణం నగరపాలక సంస్థలో విలీనంచేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వానికి ఉన్నదా;

(ఆ) అయినచో, ఎప్పటిలోగా ఆ విలీనం జరుగుతుంది?

మున్సిపల్ పరిపాలన శాఖమంత్రి (శ్రీ ఎం· నరసింహారెడ్డి):– (అ) అవునండీ·

(ఆ) అయితే, విలీనానికి వ్యతిరేకంగా కొన్ని గ్రామ పంచాయతీలు రిట్ పిటీషనులు దాఖలుచేశాయి· ఈ విషయం కోర్టు విచారణలో వున్నందువల్ల, ఇందుపై తదుపరి చర్య ఏదీ తీసుకోడానికి వీలుపడదు·

శ్రీ కె· కళావెంకటరావు (ఉనుకూరు):– అధ్యక్షా, ఇందులో విలీనం చేయబోయే గ్రామాలపేర్లు మంత్రిగారు చెప్పాలి· విశాఖపట్టణంలో కొన్ని మున్సిపాలిటీలు ప్రక్క ప్రక్కనే ఉన్నాయి· వాటిలో ఏమయినా విలీనం చేసే ప్రతిపాదనలు వున్నాయా?

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– విశాఖపట్టణం మున్సిపల్ కార్పొరేషన్ 1979వ సంవత్సరంలో ఏర్పాటు అయింది· తరువాత 17·1·1987న జి·ఒ·ఎం·ఎస్·నెం· 14,

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా 26 గ్రామాలను ఇందులో విలీనం చేయాలని అన్నారు· అవి డాల్ఫిన్స్‌నోస్, చర్ల్లాడ, గాజువాక, మిండి, చిన్న గంట్యాడ, నట్వాయపాలెం, ఫకీర్ బేకియా, అక్కిరెడ్డిపాలెం, వెంకటాపురం, వడ్లపూడి, తుంగ్లం, వెంకటపతిరాజుపేట, చిన్నకదిలి, పెద్ద గంట్యాడ, జగ్గయ్యవానపేట, కలివి, కొండయ్యవలస, ముచనర్లోవా, కుడంబపాలెం, నడుచూరు, మూరాడ, నత్తింకూర్, సిడ్డేశ్వరం, పెద్దమదక, చిన్నముదక, గోపాలపట్నం, ఈ 26 రెవిన్యూ విలేజెస్ కూడా దీనిలో విలీనం చేయాలని జీ·ఓ· ఇవ్వాలి చేశారు· దీనిమీద అప్పన్న అండ్ అదర్స్, చిన్న కదిలి విలేజ రిట్ పిటీషన్ ఫైల్ చేశారు· ఈ రిట్ పిటీషన్‌తో బాటు వీరు ఈ 16 విలేజ్‌లను కార్పొరేషన్‌లో కలపవద్దని ఛాలెంజ్ చేశారు· ఇంకొకరు కూడా రిట్‌పిటీషన్ ఫైల్ చేశారు· ఈ రెండు రిట్ పిటీషన్లు పెండింగ్‌లో ఉన్నాయి వెంకటపతిరాజుపేట విలేజ్‌ను కూడా కార్పొరేషన్‌లో కలపవద్దని ఇంకో రిట్ పిటీషన్ ఫైల్ అయింది· దానిమీద ప్లాకోర్టు ఇంటరీం డైరెక్షన్ ఇచ్చింది· Appanna and others of Chinnakadili have filed writ petition challenging the merger. రిట్ పిటీషన్ పెండింగ్‌లో ఉంది· కోర్టు కేస్ ఇచ్చింది· దాని తరువాత Subsequent orders were issued in G.O.Ms.No. 424 dated 26.10.90 constituting Gajuwaka Municipality. 16 రెవిన్యూ విలేజెస్‌తో గాజువాక మునిసిపాలిటీని సపరేట్‌గా ఫార్మ్ చేశారు· దాని తరువాత 11 రెవెన్యూ విలేజెస్ మిగిలిపోయాయి· ఆ 11 రెవిన్యూ విలేజెస్‌లో చిన్న కదిలి, ముచనర్లోవా వెంకటపతిరాజుపేట, వెంకటాపురం, గోపాలపురం ఈ 5 రెవిన్యూ విలేజెస్‌ను కార్పొరేషన్‌లో కలపమని అప్పటి థిక్కిన్‌కర్ కమిషన్ మంత్రిగారు లెటర్ ఫ్యాక్టరు· మిగతా ఆరు విలేజెస్ మాత్రం కాంటిజియస్‌గా లేవు· మధ్యలో గాజువాక మున్సిపాలిటీ వచ్చింది· ప్లాకోర్టు మరల ఇంటరీం డైరెక్షన్ ఇచ్చింది· ఈ 5 గ్రామాలను కూడా వీశాఖపట్నం మున్సిపాలిటీలో కలపడానికి వలులేదు· అవి They are contiguous to the Corporation. Out of 11 in respect of 5 villages stay has not been granted. But they are covered by two WPs. There is interim direction. 5 విలేజెస్‌కు ఇంటరీం డైరెక్షన్ 6 విలేజెస్‌కు రెండు రిట్ పిటీషన్లు వున్నాయి· అందుకొరకు దయ తీసుకోలేకపోయాను·

శ్రీ కె· కళావెంకటరావు:– అధ్యక్ష, 5 విలేజెస్‌ను విశాఖపట్నం మున్సిపాలిటీలో కలపాలని మంత్రిగారు లెటర్ వ్రాసిన విషయం వాస్తవం· కాదన్లేదు, ఆయన వీశాఖపట్నంలో పర్యటనప్పుడు సీఎంతోటలం చెల్లి వుంటారు· గోపాలపురం అంటే మీగారాకార్యాలయానికి ఎదురుగా వుంటుంది· కాబట్టి సేమ్ వెకేషన్ చేయండి ఈ 5 విలేజెస్‌ను స్పెషల్ కార్పొరేషన్‌లో కలుపుటానికి దయ తీసుకోడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎం· సరసింహారెడ్డి:– ఆ పనమీదనే వున్నాము·

శ్రీ ఆర్·ఎస్·డి·పి· అప్పల నరసింహారాజు (భీమునిపట్నం):– అధ్యక్ష, భీమునిపట్నం, విజాగ్ మున్సిపాలిటీ పురపాలక సంఘంలో వేరుస్తామనే భయాందోళన్లో వుండడం వలన గ్రామపంచాయతీ ఎన్నికలు జరగలేదు· స్పెషల్ ఆఫీసరు 7 నుంచి 8 నెలలకు పెంచబడి ఉన్నారు· మంత్రిగారు ఏదో ఒక నిర్ణయం తీసుకుని అక్కడ ఎన్నికలు జరిగే కార్యక్రమం తీసుకుంటారా?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– గౌరవ సభ్యులందరు కార్పొరేషన్‌లో కలపమని అడుగుతున్నారు. అది గ్రామ పంచాయతీ స్టేటస్ లేదు. అది మున్సిపల్ కార్పొరేషన్‌లో కలపలేదు. ఈ 5 గ్రామ పంచాయతీలను కార్పొరేషన్‌లో విలీనం చేయడానికి స్టే వెకేట్ చేయించడానికి ప్రయత్నం చేస్తాము. The Government is very much after it.

పాపాగ్ని నదిపై పెదబల్లి ప్రాజెక్టు

239–

*9474–(యు)–సర్వశ్రీ జీ. నాగిరెడ్డి (ధర్మవరం), పి. ఇంద్రారెడ్డి, ఎ. చంద్ర శేఖర్(వికారాబాద్):– చిన్ననీటిపారుదలశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అనంతపురం జిల్లాలోని "పాపాగ్ని నదిపై "పెదబల్లి ప్రాజెక్టు"ను 1990లో నిలిపివేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానిని తిరిగి ఎప్పుడు ప్రారంభిస్తారు?

చిన్ననీటిపారుదలశాఖ మంత్రి (డాక్టర్ పి. శంకరరావు):– (అ) అవునండీ.
(ఆ) ఈ పథకం సవరించిన అంచనా పరిశీలనలో ఉంది.

9.00 శ్రీ జీ. నాగిరెడ్డి:– అధ్యక్షా తరతరాలు అనంతపురం జిల్లా కరువు వరిత్రలో
9. భాగంగా, వంద సంవత్సరాలు కదిరి తాలూకా ప్రజల పోరాట ఫలితంగా తెలుగుదేశ ప్రభుత్వం 1987వ సంవత్సరంలో 'పెదపల్లి' ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అయి పని ప్రారంభించింది. మరల ఏ కారణంగా ఈ పనిని నిలిపి వేశారు? ఇప్పుడు రివైజ్డ్ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ చేస్తారా? తిరిగి ఈ పని ఎప్పుడు ప్రారంభిస్తారు.

డాక్టర్ పి. శంకరరావు:– అధ్యక్షా, ఇది మైనర్ ఇరిగేషన్ సంవత్సరంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. వెనుకబడ్డ ప్రాంతాలలోను, కరువు పీడిత ప్రాంతాలలోను వున్న రైతు సోదరులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రప్రభుత్వం పనిచేస్తున్నది. ఈ స్కీము 1987వ సంవత్సరంలో శాంక్షన్ చేయబడింది. 1988వ సంవత్సరంలో అవార్డ్ శాంక్షన్ చేయడం జరిగింది. తరువాత 1989వ సంవత్సరం అక్టోబర్ నెలలో కాంట్రాక్ట్ క్లోజ్ అయింది. ఆ కాంట్రాక్ట్‌కు తీసుకున్న అభ్యర్థి అప్పుడు ఎన్నికలలో నిలబడడం వలన కాంట్రాక్ట్ క్లోజ్ అయింది. మరల దాని రివైజ్డ్ ఎస్టిమేట్ చేయించాము. దానిమీద సుమారు రు.25 లక్షలు రివైజ్డ్ అంచనా. రిపోర్టు తెప్పించాము. దాని విషయంలో అక్కడి లోకల్ ఎం.ఎల్.ఎ. షకీర్‌గారు మంత్రివర్యులు రఘువీరారెడ్డిగారు ఈ విషయంలో రిప్రజెంట్ చేశారు. 1994–95వ సంవత్సరంలో యాక్షన్ ప్లాన్ టేకప్ చేస్తాము.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు గౌరవసభ్యులు 1994–95వ సంవత్సరం యాక్షన్ ప్లాన్‌లో ఈ ప్రాజెక్టును తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. మంత్రిగారి జవాబులో ఈ సంవత్సరం చేపట్టడం జరుగుతుందని చెప్పారు. పెదబల్లి ప్రాజెక్టు సాంకేతికపరమైన అంచనా తయారుచేసి రు.10 కోట్ల 75 లక్షలతో ప్రతిపాదనను

గౌరవనీయ ముఖ్యమంత్రిగారి సమక్షంలో పరిశీలనలో వున్న విషయం వాస్తవమేనా 1994–95వ సంవత్సరంలో తప్పనిసరిగా ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందా ఒకవేళ ఈ ప్రాజెక్టును చేపట్టిన తరువాత రిజర్వాయర్‌లో నీరు లేదనే వాదనను ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌వాళ్లు, మైనర్ ఇరిగేషన్ శాఖ సమక్షంలో వుంచడం జరుగుతూ వున్నది· అది వాస్తవం కాదు కడప జిల్లాలో ఈ మోస్తరుగానే రు·70 కోట్లతో వెలిగల్ రిజర్వాయర్‌ను తీసుకోవడం జరిగింది· రిజర్వాయర్‌లో నీటిమట్టం వున్నది కానీ సాంకేతిక అంచనాలు తయారుచేసిన ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ నెగెటివ్ రిపోర్టు ఇవ్వడం జరుగుతుంది· ఈ ప్రాజెక్టు గౌరవనీయులైన ముఖ్యమంత్రి పరిశీలనలో ఉన్నది· ఈ సంవత్సరం దానికి టెక్నికల్ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చి ప్రారంభం చేస్తారా లేదా?

డాక్టర్ పి· శంకరరావు:– దాని విషయంలో చీఫ్ ఇంజనీర్, మైనర్ ఇరిగేషన్, చీఫ్ ఇంజనీర్, మీడియం ఇరిగేషన్, చీఫ్ ఇంజనీర్, ఇన్‌వెస్టిగేషన్స్‌తో 11·3·94న మీటింగ్ పెట్టడం జరిగింది· దానిలో ఈల్డ్ వున్నదనే వాదన ఉంది· వాళ్లు నిర్ధారణ చేశారు 1994–95వ సంవత్సరంలో తప్పకుండా చర్యలు తీసుకుంటాము·

శ్రీ కె· విద్యాధరరావు(చింతలపూడి):– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పారు· 1989వ సంవత్సరం వరకు రు·25 లక్షలు ఖర్చు పెట్టామనీ అన్నారు 1990వ సంవత్సరంలో ఈ ప్రాజెక్టు అటివేశారా అంటే ఆపివేసిన మాట వాస్తవమే అన్నారు· అనంతపురం జిల్లా కరువు ప్రాంతం, వెనుకబడ, ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే, ప్రత్యేకంగా ఈ కరువు పీడిత ప్రాంత నిర్మూలన కోసం వెయ్యికోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంక్ ద్వారా తీసుకుని చేస్తామని గత సంవత్సరం అనౌన్స్ చేశారు· మరి రు·100 కోట్లు ఈ సంవత్సరం మైనర్ ఇరిగేషన్ కొరకు ఇచ్చాము అన్నారు· మరో పక్కన అనంతపురం జిల్లాలో రు·25 లక్షలు ఖర్చుపెట్టిన ప్రాజెక్టును నాలుగు సంవత్సరాలుగా ఆపి వేశామన విషయం ఒప్పుకుంటున్నారు· మీరు చెప్పిన దానినే మీరు కాంట్రడిక్ట్ చేస్తున్నారు· ఒక పక్కన ఏమో కరువు నివారణ కోసం రు·1000 కోట్లు ప్రపంచ బ్యాంక్ ద్వారా పంపాము అంటున్నారు అన్ని విధాల అనంతపురంకు నీరు రావడానికి కేటాయిస్తాము అన్నారు· ఈ సంవత్సరం రు·100 కోట్లు అన్నారు· మరో పక్క రు·25 లక్షలు ఖర్చుపెట్టి ప్రాజెక్టును నాలుగు సంవత్సరాలుగా మూలపడవేశారంటే కేవలం తెలుగుదేశ ప్రభుత్వం ప్రారంభించినదనే ఉద్దేశ్యంతో మూలపడవేశారనే అనుమానం వస్తున్నది· రు·1700కోట్లు, సప్లిమెంటరీ బడ్జెట్ పెట్టి ఆంధ్రరాష్ట్ర పరిస్థితిను సృష్టించారు అలాంటప్పుడు ఈ సప్లిమెంటరీ బడ్జెట్‌లో దీనిని ఇంక్లూడ్ చేయండి· 1994–95వ సంవత్సరం అని చెప్పి ఎందుకు పోస్ట్‌పోన్ చేస్తారు? గవర్నమెంట్‌కు ప్రయారిటీస్ అంటూ ఏమయినా వున్నాయా?

డాక్టర్ పి· శంకరరావు:– అధ్యక్షా, దానిలోయొక్క కాంట్రాక్ట్ ఎవార్డ్ 1988వ సంవత్సరం ఫిబ్రవరి నెలలో శాంక్షన్ చేయడం జరిగింది· ఆ కాంట్రాక్ట్ ఎవార్డ్ చేసిన వారు ఎన్నికలలో పోటీ చేయడంవలన 1989వ సంవత్సరం అక్టోబర్ నెలలో పిడ్‌డ్రా చేసుకున్నారు· శివప్రసాదరెడ్డి కంపెనీకి పని యిమ్మనని వాళ్లు రెకమెండ్ చేస్తే గవర్నమెంట్ నార్మ్‌స్ప్రకారం చెల్లదని పెర్షిగా ఎస్టిమేట్ చేయించడం జరిగింది· ఏ రోజు అయితే విత్‌డ్రా చేసుకున్నాడో ఆ రోజు నాటికి అయిన ఖర్చు చెప్పాను· అనంతపురం జిల్లా విషయంలో పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నాము· అనంతపురం జిల్లాను ఎడారిగా

మారే పరిస్థితి నుంచి తప్పించడానికి రాష్ట్రప్రభుత్వం సుమారు 350 పర్కులేషన్ ట్యాంక్స్, చెక్‌డ్యామ్స్ కట్టుకోవడం వలన గతంలో వున్న పరిస్థితి కంటే ఇప్పుడు నీటిమట్టం పెరిగిన మాట వాస్తవం. వాటి పిత్‌డ్రా అయిన తరువాత 3 ప్రాజెక్టుల మరల లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్ అనే ట్రీస్‌హాక్ చుండిసిది. లెఫ్ట్ కెనాల్ క్రింద 2,500 ఎకరాల ఆయకట్టు, రైట్ కెనాల్ క్రింది 1700 ఎకరాల ఆయకట్టు సాగు అవుతున్నది. దానిని నెక్స్ట్ దానిలో
9.10 తీసుకోవడానికి లీడుకున్న చర్యల వల్ల డిలే అయింది. ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ వారు
ఉ. వాటర్ ఈస్ ఉందా, లేదా అనే విషయంలో జాప్యం జరిగింది. ముప్పుడే చెప్పాను ఈ సెలలో మేము ప్రూవింగ్ బోర్లు వేస్తామని. ఇన్వెస్టిగేషన్ సి.ఇ., మీడియం ఇరిగేషన్ సి.ఇ., మైనర్ ఇరిగేషన్ సి.ఇ. లతో 11.3.94న మీటింగ్ పెట్టాము. ఈల్డ్ ఉందని క్లియరెన్స్ వచ్చింది. 1994-95 యాక్షన్ ప్లాన్‌లో టేకప్ చేస్తున్నాము

శ్రీ కె. విద్యాధరరావు:– రు.25 లక్షలు ఖర్చు చేశామన్నారు. 1990లో పని జరిగిందన్నారు 1994-95లో ఇప్పుడు ప్రశ్న వెనక తరువాత మళ్ళీకు వచ్చింది. అరకులోయ్‌కి రెగులో వెయ్యి చెక్‌డ్యామ్‌లు కట్టామన్నారు. శాంక్షన్ అయి, 25 లక్షల రూపాయలు ఖర్చునేసిన ప్రాజెక్టునే పరిలేని, చెక్‌డ్యాంలు కడతామంటే అదెంత వరకూ సమంజసం? ప్రయోగాత్మకంగా రీడీరియంటే చేసుకోవాలి అది కూడా ట్రం తక్కువగా ఉంది

డా॥ పి. శంకరరావు:– కాంట్రాక్టరు పిత్‌డ్రా అయిన తరువాత ఎవరూ ముందుకు రాలేదు. ఆ ఇబ్బంది వల్ల డిలే అయింది. ఈల్డ్ ఉందా లేదా అనేదానిలో కూడా కొంత డిలే అయింది. నిధుత్వానికి చిత్తశుద్ధి ఉన్నందునే అందరితో మీటింగ్ పెట్టి నిర్ణయించాము 1994-95 యాక్షన్ ప్లానులో తీసుకుంటాము.

శ్రీ జి. నాగిరెడ్డి:– జరిగిందేదో జరిగింది. రివైజ్డ్ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్‌కోసం ఫైలు ముఖ్యమంత్రిగారి వద్ద ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు సభలోనే ఉన్నారు. అసంతఘూర్ జిల్లా కరువు అయనకు తెలియనిది కాదు. ఈ జిల్లా ప్రక్కనే వారి ఊరు. వారు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చి, ఈ సంవత్సరంలోనే పని ప్రారంభిస్తామని వారి నోటితో సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. విజయిభాస్కరరెడ్డి:– పూర్తిగా తెలియదు. తెలుసుకుని తప్పకుండా చేస్తాను. వాటర్ విషయం మంత్రిగారు మాట్లాడుతామన్నారు. తెలుసుకుని ఏ ఇబ్బంది లేకపోతే తప్పకుండా అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చి పని ప్రారంభిస్తాము.

సిద్ధాపురం గ్రామంలో ఎక్సైజ్ పోలీసులచే కాల్పులు

240–

*9291–శ్రీ డి. వినిమల్లయ్య (ఇందుర్తి):– ఆబ్కారీ, మద్యనిషేధశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) నెల్లూరుజిల్లా, ఆత్మకూరు మండలం, సిద్ధాపురం గ్రామంలో ఎక్సైజ్ పోలీసులు 12.1.1994వ తేదీన కాల్పులు జరిపిన విషయం వాస్తవమేనా;

(ఆ) కాల్పులలో ఎంతమంది గాయపడినారు?

అబ్కారీ, మద్యనిషేధశాఖ మంత్రి (శ్రీ గాదె వెంకటరెడ్డి):– (అ) కర్నూలు జిల్లా అత్మకూరు రేంజిలోని సెటిల్మెంటు అయిన సిద్ధాపురంలో అక్రమ సారా తయారీ కేసులను కనుగొనడానికి 12·1·1994 తేదీన కర్నూలులోని అబ్కారీ శాఖ అసిస్టెంటు కమీషనరు (ఎన్ఫోర్స్మెంటు)· కొన్ని దాడులను నిర్వహించారు· అదుపుతప్పిన సుమారు 250 మంది వ్యక్తులు ఈ దాడులు జరుపుతున్న బృందంపై మారణాయుధాలతో దాడిచేసి, రాళ్లు వీసిరారు· తత్ఫలితంగా, అబ్కారీ శాఖకు చెందిన ఐదుగురు వ్యక్తులకు తీవ్రమైన రక్తస్రావ గాయాలు అయ్యాయి· ఆ సందర్భంలో అబ్కారీ శాఖ అసిస్టెంటు కమీషనరు కాళ్ళులు జరపవలసిందిగా ఉత్తరువు చేశారు· ఈ సంఘటన నెల్లూరు జిల్లా, అత్మకూరు మండలం, సిద్ధాపురం గ్రామంలో జరగలేదు·

(ఆ) ఈ కాల్పులలో సత్తెన్న కుమారుడయిన ఐ· దారయ్య అనే 12 సంవత్సరాల వయస్సుగల బాలుడు గాయపడ్డారు·

శ్రీ డి· దినమల్లయ్య:– మంత్రిగారు జిల్లా పేరు తప్పు వచ్చినా సవరించి సమాధానం చెప్పారు· ధన్యవాదాలు· కాల్పులు జరిపినట్లు అంగీకరించారు· ఐ· దారయ్య అనే 12 సంవత్సరాల బాలుడు గాయపడడానికి కారణం ఆ ప్రాంతంలో వివక్షపూరితంగా కాల్పులు జరపడం వల్లననే వదంతులు ఉన్నాయి· వాస్తవం కూడా· ఇటువంటి వివక్షపూరితంగా జరిపిన కాల్పుల మీద విచారణ చేసి, సంబంధితులపైన కఠినంగా చర్య తీసుకోవాలి· ఈ బాలుడికి ఇదివరకు ఏమైనా నష్టపరిహారం ఇచ్చారా? ఇస్తే ఎంత ఇచ్చారు? ఇవ్వకపోతే ఇచ్చేందుకు ప్రభుత్వం చర్య తీసుకుంటుందా?

శ్రీ గాదె వెంకటరెడ్డి:– కర్నూలు జిల్లాలో సిద్ధాపురం గ్రామం నోటోరియస్ ప్లేస్· ఐ·డి· మానుఫేక్చరింగ్ విషయంలో పేరు పొందింది· అత్మకూరు మండలానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉంది· 1·10·93 నుంచి 12·1·94 వరకూ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమీషనర్ బృందంతో వెళ్ళి ఎక్కడయితే ఐ·డి· లిక్కర్ తయారవుతోందో అక్కడ సక్రమంగా కట్టుదిట్టంగా చెయ్యాలనే అభిప్రాయంతో దాడి చేశారు· చాలాకాలం నుంచీ దీనికి అలవాటుపడిన వారు ఎదురు తిరిగి ఎన్ఫోర్స్మెంట్ విభాగం, ఎక్సైజ్ అధికారుల మీద తిరగబడి, వాహనాలను ఆపి, దౌర్జన్యం చేస్తే, ఎక్సైజ్ వారికి కూడా గాయాలు తగిలాయి· దానికి చర్యగా పోలీసువారు ఫైరింగ్ ఆర్డర్ వేశారు· దానివల్ల 12 సంవత్సరాల బాలుడు దెబ్బతిన్నాడు· ఎన్ఫోర్స్మెంట్‌వారు వెంటనే అతడిని జీపులో అత్మకూరు హాస్పటల్‌కు తీసుకువెళ్ళారు· అక్కడ సరిగ్గా లేకపోతే కర్నూలుకు తీసుకువెళ్ళి, ట్రీట్‌మెంట్ ఇప్పించారు· ఆ బాలుడు కోలుకున్నాడు· ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటున్నది· మెజిస్టీరియల్ ఎంక్వయిరీ వేశారు· ఆర్·డి·వో· ఎంక్వయిరీ చేశారు· ఐ·ఆర్·డి·పి· స్కీము, ఇతర స్కీముల ద్వారా సహాయం చేయడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాము·

శ్రీ కె· విద్యాధరరావు:– కాపు సారా కాస్తున్నారనే ఉద్దేశంతో చర్య తీసుకున్నామని అన్నారు· దానిని అపడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య సంతోషకరమే· అసలు కర్నాటక నుంచి లారీల కొద్దీ దొంగసారా దిగుమతి అవుతోంది· పెద్ద పెద్ద నాయకులు దీని వెనుక ఉన్నారు· రాజకీయ నాయకులు అండదండలతో దొంగసారా దిగుమతీ చేసుకుని పంపిణీ చేస్తున్నారు· వారిమీద ఏం చర్య తీసుకుంటున్నారు? దొంగసారా మన రాష్ట్రానికి

రాకుండా ఏం చర్య తీసుకుంటున్నారు? అమాయకుల మీద, సెటిల్‌మెంట్స్ మీద ఫైరింగ్ చేశారు. ఇల్లీగల్‌గా ప్యాకెట్స్ తీసుకువెడుతున్నారు. దానిని నివారించడానికి, ఇతర రాష్ట్రాల నుంచి మనరాష్ట్రానికి దిగుమతి కాకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారు? ముఖ్యంగా కర్నాటక నుంచి రాకుండా చూడాలి. కర్నూలు బార్డర్ నుంచి వస్తోంది.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– ఆ ప్రశ్నకూ, ఈ ప్రశ్నకూ సంబంధం లేదని మనవి చేస్తున్నాను. కానీ గవర్నమెంట్ కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటున్నది. ముఖ్యమంత్రిగారు కూడా వారితో మాట్లాడి స్మగ్లింగ్ కంట్రోల్‌కు చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

శ్రీ కె. విద్యాధరరావు:– ఏం చర్యలు?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:– చాలా తీవ్రంగా చర్యలు తీసుకుంటున్నాము. ఒకటి, రెండుసార్లు వారికి ఉత్తరాలు వ్రాశాను. పర్సనల్‌గా కూడా ఆ రాష్ట్రాలతో మాట్లాడాను. చాలా గొప్పవారిని పట్టుకుని అరెస్టు చేశాము. ఎంత పెద్ద వారయినా సరే చర్య తప్పకుండా తీసుకుంటాము. మహారాష్ట్ర కూడా ఉంది. వారు కూడా బ్యాన్ చేశారు. కాన్నటకలో కూడా బ్యాన్ పెట్టమని నేను కూడా చెప్పాను. ఆలోచిస్తామన్నారు. మళ్లీ పర్‌స్యూ చేస్తున్నాము. ఇదివరకే చర్య తీసుకుని పెద్ద పెద్ద వారినే అరెస్టు చేశాము. కొన్ని రోజులలో పేర్లు కూడా తెలుస్తాయి.

(ఇంటరప్షన్స్)

9.20 మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ నెం. 241 (9272) ఈజ్ పోస్ట్‌పోన్డ్.

ఉ.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:– ఏ మెంబర్ ఒప్పుకున్నారు? ఇంతవరకూ పోస్ట్‌పోన్ అయిన మా ప్రశ్నలు తిరిగి పోస్ట్ కాలేదు.

మిస్టర్ స్పీకర్:– మంత్రిగారి కోరికమీద పోస్ట్‌పోన్ అయి ఉంటుంది. రేపు తీసుకుంటాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:– మెంబర్ ఒప్పుకుంటే తప్ప మినిస్టర్ చెబితే వాయిదా వెయ్యరాదు. ఎల్లుండి నుండి క్వశ్చన్స్ అవర్ లేదు కనుక రేపయినా తీసుకోండి.

మిస్టర్ స్పీకర్:– రేపు తీసుకుంటాను. క్వశ్చన్ నెం. 242 (8600) మెంబర్ విత్‌డ్రా చేసుకున్నారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– నర్సిరెడ్డిగారు అపోజిషన్‌లో ఉన్నప్పుడు ప్రశ్న వేశారు. ఇప్పుడు అధికార పక్షంలో చేరి, విత్‌డ్రా చేసుకున్నారు. చీమకుర్తి మండలంలో కొన్ని కోట్ల రూపాయల విలువ గల భూమి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– విత్‌డ్రా చేసుకున్నదానికి ఆర్గ్యుమెంట్ ఉండదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు.– ఇది చాలా ముఖ్యమైనది రు 3600 కోట్ల విలువ గల గ్రెనైట్ అన్యాక్రాంతం అయింది. ప్రశ్న హవుస్ ప్రిపర్డ్ అయింది. సి ఎం. సభలో ఉన్నారు. మేము కూడా ప్రశ్న వేశాము. అన్యాక్రాంతం కాదు అని ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– దయచేసి కూర్చోండి

మొగిలిచర్ల గ్రామంలో పి.డబ్ల్యు.ఎస్. పథకం

243–

*9477–(ఎన్)–సర్వశ్రీ టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట), సిహెచ్. విద్యాసాగర రావు(మెట్‌పల్లి), ఎ. నరేందర్ (హిమాయత్‌నగర్), బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వరంగల్ జిల్లా, గీస్గకొండ మండలం, మొగిలిచర్ల గ్రామానికి 9 సంవత్సరాల క్రితం మంచినీటి పథకాన్ని మంజూరుచేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు పథకంపై ఇప్పటివరకూ ఖర్చు చేసిన మొత్తమెంత; ఆ పథకం అమలు తీరు ప్రస్తుతం ఏ దశలో ఉంది;

(ఇ) అది ఎప్పటిలోగా పూర్తి అయ్యే అవకాశం ఉంది?

పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా శాఖమంత్రి (శ్రీ డి కె. సమరసింహారెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) మొగిలిచర్లకు రక్షిత నీటిసరఫరా పథకానికి 1984, ఫిబ్రవరిలో శీఘ్రతర గ్రామీణ నీటిసరఫరా (ప్లాయిను) క్రింద రూ.6.40 లక్షల ఖర్చుతో పరిపాలక మంజూరును ఇవ్వడం జరిగింది. ఆరున్నర అంగుళాల వ్యాసంతో రెండు బోరుబావులు, పూర్తిచేయడానికి, రెండు పంపుసెట్లు, పంపింగు మెయిను కొనుగోలుకు, పంపుషెడ్డు, పంపిణీ వ్యవస్థలను నెలకొల్పడం వంటి పనులకోసం రూ.4.34 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడం జరిగింది. ఓ.హెచ్.ఎస్.ఆర్. పనులు కూడా బాటమ్‌రింగ్ గ్రిడ్డర్ స్థాయి వరకు పూర్తయ్యాయి

(ఇ) 1994–95 కాలంలో పనిని పూర్తి చేయడానికి కృషి జరుగుతున్నది

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:– ఈ వాటర్ సప్లయ్ స్కీము నిర్మాణం ఆలస్యం అయింది కనుక రివైజ్డ్ ఎస్టిమేట్స్ ఈ సంవత్సరానికి ఏ మేరకు పెరుగుతాయి? 1994–95 సంవత్సరంలో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణానికి ఎంతకాలంలో కేటాయింపులు

చేస్తారు? రాష్ట్రవ్యాప్తంగా ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణాలు లేక, ఎన్నో రక్షిత నీటి పథకాలు పూర్తికావడం లేదు. వీధానపరమైన నిర్ణయం తీసుకుని, రాష్ట్రవ్యాప్తంగా గ్రౌండ్ టెండర్స్ పిలిచో, మరొకవిధమైన టెండర్స్ పిలిచో, ఒకే రకంగా తీసుకుంటే, రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలలో మంచినీటి పథకాలను పూర్తిచేసేందుకు అవకాశం ఉంది. అటువంటి ప్రతిపాదన ఉందా? ప్రత్యామ్నాయ చర్యలు ఏమిటి?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– వీటికి గ్రౌండ్ టెండర్స్ అవసరం లేదని మనవి చేస్తున్నాను. ఉన్న టెండర్స్‌లో సక్రమంగా పని చేయించగలిగితే చాలు. దీనికిగాను చర్యలు తీసుకుంటున్నాము. ఈ స్కీము ప్రధానంగా 1986వ సంవత్సరంలో జనకుడు అనే కాంట్రాక్టరుకు ఇచ్చారు. కొంతపని చేసి పూర్తిగా వదలిపెట్టారు. మిగతా పని 1990లో సమ్మారావు అనే కాంట్రాక్టరుకు ఇచ్చాము. మిగతా పనిని పూర్తి చేసేందుకు ఆర్.ఇ.సి. వారు టెక్నికల్ ల్యాప్సస్ జరిగాయనే ఉద్దేశంతో, వాటిని పూర్తిచేసి, ఈ సంవత్సరంలో పూర్తిచెయ్యడానికి ఆదేశాలు ఇచ్చాము. రాష్ట్రం మొత్తంమీద నగం అయిన స్కీములు, మిగతా స్కీములు పూర్తి చెయ్యడానికి ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఆదేశాలిచ్చింది. ఎంగోక ప్రధానమైన అంశాన్ని మనవిచేశారు. ప్రత్యేకంగా ఒక సి.ఇ. ద్వారా ఆర్.డబ్ల్యు.ఎస్. ఆఫీసును క్రియేట్ చేసి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో బలమైన శ్వవస్థను క్రియేట్ చేయాలని, ఇన్‌కంప్లీట్ స్కీములను పూర్తిచేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చెయ్యని సొమ్మును డీసెంట్రిగా దాటిరీతి ఖర్చు చేస్తుంది. తదనంగా కూడా చేస్తుంది. ఈ స్కీములన్నీ రెండు సంవత్సరాలలో పూర్తిచేసి గ్రామ గ్రామానికి రక్షిత నీటి సరఫరాచెయ్యాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నాము. అటువంటి చింత అవసరం లేదు. ఇన్‌కంప్లీట్ స్కీములను పూర్తి చెయ్యడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మంత్రిగారు గ్రౌండ్ టెండర్స్ అంటే ఈటీగా కేసుకున్నట్లు కనిపిస్తోంది. 10 సంవత్సరాల నుంచీ చాలా సంచార్లలలో నీరు జరుగుతూ ఉంది. స్టాండర్డ్ పెడ్యూల్ రేట్స్ ఫిక్స్ చెయ్యడం, పెనాల్టీలున్నా, సోర్సెస్, ఓవర్‌హెడ్ ట్యాంకులకు సంబంధించి రేట్లు చాలా శక్రమంగా ఉన్నాయి. సంబంధిత సి.ఇ. స్టాండర్డ్ షెడ్యూల్ రేట్స్ ఫిక్స్ చేసుకున్నప్పుడు ఓవర్‌హెడ్ ట్యాంకులు పూర్తి చేసేందుకు కొంత రాయితీ ఇవ్వకపోవడం వల్ల, ఎస్టిమేట్స్ రూపాయలు ఖర్చు చేసినా కూడా పూర్తి కావడం లేదు. పెండింగ్ వర్క్ సరిగ్గా పూర్తి కావడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఒక పద్ధతి ప్రకారం చేస్తే ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం పూర్తి అవుతుంది. పంచాయతీ రాజ్ ఫీడరుగాన్ని రూరల్ వాటర్ సప్లయ్ విభాగాన్ని వేరే చేశారు. మన రాష్ట్రాన్ని మూడు ఇతర రాష్ట్రాలవారు కూడా వేరుచేశారు. తరువాత 12 ఆలోచన వచ్చిందో కాని మళ్ళీ కలిపారు. ఈ రెండు విభాగాలను వేరే చేస్తే ఎఫెక్టివ్‌గా అమలుతాయి. కనుక వేరు చేస్తారా? దీనివల్ల రూరల్ వాటర్ సప్లయ్ స్కీమును పూర్తిచేసే గ్యారంటీతో ఎటుగి దొరుకుతుంది. సిధానపరమైన నిర్ణయం తీసుకుంటారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– గౌరవసభ్యులు సక్రమంగా అర్థం చేసుకున్నట్లు లేదు. వేరే రాష్ట్రాలలో వేరువేరుగా లేదు. ఇంజనీర్-ఇన్-చీఫ్ క్రింద సెపరేట్‌గా

చీఫ్ ఇంజనీర్‌ని ఏర్పాటు చేశాము· సెపరేట్ డిపార్ట్‌మెంట్ కాదు· ఇప్పుడు కూడా అదే పద్ధతిలో మొత్తం ఇంజనీర్-ఇన్-చీఫ్ క్రింద ఉంది· చీఫ్ ఇంజనీర్, రూరల్ వాటర్ సప్లయీ స్కీము అని ఏర్పాటు చెయ్యడం జరిగింది· ఎస్·ఎస్·ఆర్· రేట్స్ గురించి అడిగారు···

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– మనరాష్ట్రంలో ఒకసారి పంచాయతీరాజ్ నుంచి రూరల్ వాటర్ సప్లయీ విభాగాన్ని వేరు చేశారు· తరువాత మెర్జ్ చేశారు· ఇది ఫ్యాక్ట్· మనను మూసే వేరే రాష్ట్రాలవారు సెపరేట్ చేశారు· తరువాత ఏం ఆలోచన వచ్చిందో కానీ రెండూ కలిపారు· కనక వేరు చేస్తేనే ఎఫెక్టివ్‌గా ఉంటుంది·

శ్రీ డి కె· సమరసింహారెడ్డి:– సెపరేట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో, సెపరేట్ సి·ఇ·తో ఏర్పాటు చేస్తున్నాము· వారి ఉద్దేశం నా ఉద్దేశం ఒకటే· కమ్యూనికేషన్ గ్యాప్ తప్ప ఏమీ లేదు·

శ్రీ టి· బాల్‌రెడ్డి (కూర్వాన్):– మంత్రిగారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చాలా ప్రశ్నలు వేశారు· దశాబ్దం నుంచీ గ్రామ గ్రామానికీ ఓవర్ హెడ్ ట్యాంకులు కట్టాలనేది ఉంది· రాష్ట్రంమొత్తం మీద ఈ పది సంవత్సరాల నుంచీ ఓవర్‌హెడ్ ట్యాంకులు కట్టకుండా ఎన్ని ఉన్నాయి? పూర్తికాకుండా ఎన్ని ఉన్నాయి? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఎస్·ఎస్·ఆర్· రేట్ల గురించి చెబుతున్నారు· సి·ఇ· ఉన్నప్పటికీ కూడా అక్కడ ఎక్సెస్ రేట్లు ఎంతమందకి ఇస్తున్నారు? ఓవర్‌హెడ్ ట్యాంక్స్ కట్టే కంట్రాక్టర్లుకు గిట్టుబాటు ధర లేకపోవడంవల్ల, లేకపోతే వాళ్లకు సరైన రేట్లు ఇవ్వకపోవడం 9.30
వల్ల ఇబ్బందులు పడుతున్నారు· మారుమూల ప్రాంతాల్లో కట్టాలంటే వారు ఇబ్బందులు ఉ.
పడుతున్నారు· వాళ్లు కోట్‌చేసే ఎక్సెస్ రేటులో ఎంతవరకు ఎక్సెస్‌లో వర్క్స్ అలాట్ చేస్తున్నారు? ఎక్సెస్ ఇవ్వకపోవడం వల్ల పనుల్లో జాప్యం జరుగుతున్నట్లు మాకు అర్థం అవుతున్నది· లేకపోతే స్పిల్ డిజైన్స్‌లో ఇవ్వడంలో ఏమైన లోపభూయిష్టం ఉన్నదా? స్పిల్ డిజైన్స్ అనేదానికి ఒక కామన్ డిజైన్ ఏర్పాటు చేస్తారా లేదా? దాని గురించి ఏమైన ప్రతిపాదిస్తారా అని మీద్వారా మంత్రిగారికి అడుగుతున్నాను·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– అధ్యక్షా, రాష్ట్రమొత్తంమీద ఉన్న ఓ·హెచ్ ఎస్ ఆర్· ఎన్ని ఇన్‌కంప్లీట్‌గా ఉన్నాయి అన్న బాల్‌రెడ్డిగారి ప్రశ్నకు సంబంధించి వివరాలు నావద్ద లేవు· వారికి వ్రాసి పంపుతానని తమద్వారా సవినయంగా మనవిచేస్తున్నాను

ఇకపోతే ఓ·హెచ్·ఎస్·ఆర్· విషయంలో ఎక్సెస్ రేటు గురించి వారు ఏది అయితే ప్రస్తావించారో, Separate SSL for O.H.S.Rs. is being finalised every year for the Public Health Department as well as the Panchayati Raj Water Supply Department.. అని గౌరవసభ్యుల దృష్టికి తీసుకొనివస్తున్నాను· వారు చెప్పిన ఒక అంశంలో నిజం ఉంది· ఓ·హెచ్·ఎస్·ఆర్· కన్‌స్ట్రక్షన్‌లో గిట్టుబాటు లేని మాట వాస్తవమే· అందుకే, 25 శాతం వరకు ఎక్సెస్

ఇవ్వడానికి ప్రొవిజన్‌లోనే పెట్టడం జరిగిందన్ ఈ సందర్భంగా నేను గౌరవసభ్యుల దృష్టికి మీద్వారా తేసుకొనివస్తున్నాను· ఏది ఏమైన, ఓ పెచ్·ఎస్·ఆర్· విషయంలో మిగతా వర్క్స్ లింక్ అప్ వేస్తూ వర్క్స్ కంప్లీట్ చేయాలనే తపనతోనే ఈ ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను·

శ్రీ బీ· లాల్‌రెడ్డి:– సార్,···సార్,···స్టీల్ డిజైన్స్ లోపభూయిష్టంగా ఉన్నాయి· దానివల్ల కూడ పనులు ఆగిపోతున్నాయి·

శ్రీ టి· సీతారాం:– తమరిద్వారా గౌ మంత్రిగారికి రిక్వెస్టు చేసుకొంటున్నాను అధ్యక్షా· జనాభాను ప్రాతిపదికగా తీసుకొని, ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీంలను మంజూరు చేయడంలో ప్రాధాన్యత ఇచ్చారు· అప్పుడు మేజర్ పంచాయతీలు కొన్ని ఇప్పుడు మున్సిపాలిటీలుగా కన్వర్ట్ అయ్యాయి· దానిమూలంగా, మున్సిపాలిటీల మరియు పంచాయతీల గ్రేడ్‌లెన్స్‌లో తేడా ఉన్నందువల్ల, మున్సిపాల్టీల పరిధిలోకి ఈ స్కీంలు రావని చెప్పి అసంపూర్తిగా ఉంచేశారు కాబట్టి దయచేసి జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అసంపూర్తిగా మిగిలిపోయిన స్కీంలకు ప్రాధాన్యత ఇచ్చి, టేకప్ చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను· ఉదాహరణకు మా అముదాలవలసలో ఒక స్కీం టేకప్ చేశారు· కాని దానిని అబ్‌రప్ట్‌గా నిలుపుదల చేశారు· కాబట్టి ఇంతకుముందు ప్రయారిటీ ఇచ్చి మీరు ఏవయితే టేకప్ చేశారో, వాటికి ప్రాధాన్యత ఇచ్చి వాటిని ఎప్పటిలోగా పూర్తిచేస్తారు?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– వారు ఇచ్చిన సలహాను దృష్టిలో ఉంచుకొని పరిశీలన చేస్తాను·

డాక్టర్ వి· శివరామకృష్ణారావు:– గ్రామీణ ప్రాంతాల్లో ఓ·పెచ్·ఎస్·ఆర్· చాల ముఖ్యమైనది· వెనుకబడిన ప్రాంతం అయిన మా దగ్గర ఒక రూల్ పెట్టారు· ఏమిటంటే, మేజర్ గ్రామపంచాయతీలు డబ్బు కడితేనే పి·డబ్ల్యు·ఎస్· స్కీంలు చేపడతామని చెప్పుతున్నారు· దయచేసి, పి·డబ్ల్యు·ఎస్· స్కీంలను ఎక్కడయితే ఫ్లోరిన్ కంటెంట్ ఉందో, ఎక్కడ అయితే మంచినీటి సరఫరా తీవ్రకొరతగా ఉన్నదో, అక్కడే పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ నుండి తప్పకుండా వేరేచేస్తే, గ్రామ పంచాయతీలకు పి·డబ్ల్యు·ఎస్·లను శాంక్షన్ చేసేదానికి ఏమైన ప్రతిపాదనలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయి?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– తప్పక వారు ఇచ్చిన సలహాను పరిశీలన చేస్తాను· అధ్యక్షా·

శ్రీ సీహెచ్· రామచంద్రరావు (తాళ్లరేవు):– అధ్యక్షా, రాష్ట్రంలో అనేక రక్షిత మంచినీటి పథకాలు అసంపూర్తిగా ఉన్నమాట వాస్తవమా? ఈ స్కీంలను మెయిన్‌టయిన్ చేయడానికి డబ్బులు లేని పంచాయతీలు ఎన్నో ఉన్నాయి? కాబట్టి రక్షిత మంచినీటి పథకాలను అమలుచేసి, తద్వారా మంచినీటి సమస్య తీర్చడానికి ప్రత్యేకంగా ఒక స్కీమ్‌ను

కమీషన్ ఏర్పాటు చేస్తారా? ఇటువంటి ఆలోచన ఉన్నట్లు గతంలో కేంద్రప్రభుత్వంకూడ ప్రకటించింది·

శ్రీ వి· చందర్‌రావు (కోదాడ):– గ్రామ పంచాయతీలు కాంట్రిబ్యూషన్ చేస్తేనే వాటర్ సప్లయి స్కీంలు పూర్తి చేస్తామని మా దగ్గర అధికారులు చెప్పుతున్నారు· దాని విషయంలో మంత్రిగారు ఏమైనా చెప్పుతారా?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– అధ్యక్షా, రామచంద్రరావుగారు అడిగినటువంటి ప్రశ్నకు సమాధానంగా వారు చెప్పిన ప్రతిపాదనలు ప్రభుత్వ దృష్టిలో లేవని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను· ఇకపోతే చందర్‌రావుగారు అడిగిన దానికి, గ్రామ పంచాయతీల ఆర్థిక పరిస్థితిని, ఆర్థిక పుష్టిని దృష్టిలో ఉంచుకొని, అక్కడ ఉన్న ఎస్·సి·, ఎస్·టి·, జనాభాను దృష్టిలో ఉంచుకొని కాంట్రిబ్యూషన్ అడగడం జరుగుతుంది· త్వరితగతిన అన్ని గ్రామాలకు రక్షిత మంచినీటి సరఫరా పథకాలు అందచేయాలన్నప్పుడు, గ్రామస్తులు కూడ ఇది మాది అనే ఉద్దేశ్యంతో పాల్గొంటే, వాటిని పూర్తి చేయవచ్చుననే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టింది· మీకూ తెలుసు అధ్యక్షా, శాసనసభ నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండే శాసనసభ్యులు ఇచ్చిన 50 శాతం నిధులకు సమానంగా ప్రభుత్వం కూడ అంటే మొత్తాన్ని ఇచ్చి పూర్తి చేయడం జరిగింది· ఈ విధంగా దాదాపు 20కోట్ల రూపాయలు శాసనసభ్యులు కాంట్రిబ్యూట్ చేశారు· ఈ విషయాన్ని రెండు రోజుల క్రితం జరిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పాను కూడ· డబ్బు ఇవ్వగల గ్రామ పంచాయతీలు ముందుకు రావాలి· హరిజన, గిరిజన, పేద వర్గాలు ఉన్నచోట మేము 'మినిమమ్ నీడ్స్ ప్రోగ్రాం' క్రింద ఎస్·సి·, ఎస్·టి· స్పెషల్ కాంపోనెట్ ప్లాన్ క్రింద ప్రత్యేక నిధులు ఇచ్చి, కంట్రిబ్యూషన్స్ తీసుకోకుండా, ఆ స్కీంలను పూర్తిచేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేస్తూ ఉంది· ఇవ్వగలిగిన వాళ్లు సహకరించి, కాంట్రిబ్యూట్ ఇస్తే, త్వరితగతిన పూర్తి అవుతాయని గౌరవసభ్యుల దృష్టికి తేసుకొని వస్తున్నాను·

శ్రీ డి· వినమల్లయ్య:– కరవు ప్రాంతాల్లో 15 శాతం నిధులు ఇచ్చి నీటి సమస్యను తీర్చడానికి మీరు ఏమైన ఆదేశాలు జారీ చేస్తారా?

శ్రీ వి· కనకసుందరరావు (తాడేపల్లిగూడెం):– అధ్యక్షా, తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో పెంటపాడు మండలం, జట్లపాలెం గ్రామంలో రక్షిత మంచినీటి పథకం లేదు· గ్రామస్తులు చాల ఇబ్బంది పడుతున్నారు· కాబట్టి ఆ గ్రామానికి, వి·డబ్ల్యు·ఎస్· శాంక్షన్ చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– అధ్యక్షా, వారు చెప్పిన గ్రామానికి సంబంధించి వేరే ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే, వివరాలు తెప్పించుకొని సమాధానం చెప్పుతాను·

మిస్టర్ స్పీకర్:– వినమల్లయ్యగారు అడిగిన దానికి సమాధానం····

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– అధ్యక్షా, నేను చెప్పాను· It differs from place to place and village and village. It depends upon the circumstances of each case..

గుప్పా, ఆలేసాగర్ ఎత్తిపోతల పథకాలు

220–

*9412–శ్రీ కె·ఆర్· సురేష్‌రెడ్డి (బాలకొండ):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గుప్పా, ఆలేసాగర్ ఎత్తిపోతల పథకాలు, నిజాంసాగర్ క్రిందగల 30వేల ఎకరాల కాలువచివరి భూములను సాగుచేయుటకు ఉద్దేశించినవన్న విషయం వాస్తవమేనా;

(ఆ) నిజాంసాగర్ ప్రాజెక్టు కాలువచివరి భూముల ఆయకట్టుదారులకు సహాయ పడుటకు చర్యలను కనుగొనడానికి ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసిని విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఆ కమిటీ కనుగొన్న విషయాలేవి; ప్రారంభించిన చర్యలేవి?

ముఖ్యమంత్రిగారి తరపున వాణిజ్య పన్నుల శాఖమంత్రి (శ్రీ కుడుపూడి ప్రభాకర రావు):– (అ) మంజీరా బేసిన్‌లో నీటి లభ్యత, ఉమ్మడి ఉపయోగార్థం ఘన్‌పూరు, నిజాం సాగరు ఆయకట్టులో లభ్యమవుతున్న భూగర్భజలాల పరిమాణం, గోదావరి నదీ నుంచి నిజాంసాగరు ఆయకట్టులో కొంత భాగానికి ఎత్తిపోతల సాగునీటి పథకాలను అమలు చేసేందుకు గల అవకాశాలు, అవసరమయితే పంట సాగు విధానాలను మార్చడం వంటి వివిధ అంశాల గురించి పరిశీలించాలని ప్రభుత్వం నిర్ణయించింది·

(ఆ) అవునండీ· నిజాంసాగరు కాలువలోకి మరి కొంత నీరు వదిలేందుకు లేదా నిజాంసాగరు ఆయకట్టు క్రింది చిట్టచివరి ప్రాంతాలకు నేరుగా నీటి సరఫరా చేసేందుకుగాను గోదావరి నదిలో నీటి లభ్యతను నిర్ధారించడానికి ఉన్నతస్థాయి సాంకేతిక నిపుణుల సంఘాన్ని ఏర్పాటుచేసిన విషయం నిజమే·

(ఇ) ఈ సంఘం తమ నివేదికను ఇంకా సమర్పించవలసి ఉంది· సంఘం ఆయా స్థలాలను సందర్శించడం పూర్తి అయింది· తుది చర్యలు కొనసాగుతున్నాయి·

9-40 శ్రీ కె· సురేష్‌రెడ్డి:– అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాకు సంబంధించినంతవరకు
ఉ· నిజాంసాగర్ మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టు, కొన్ని సంవత్సరాల నుండి సిల్టేషన్ కారణాల వలన, కెనాల్ రిపేర్‌లేని కారణాలవలన, వాటర్ కొంచెం డైవర్ట్‌చేసినందువలన నిజాంసాగర్ ఆయకట్టు క్రింద ఉన్న కొన్ని ప్రాంతాలలో ఈ సాగునీటికి ఇబ్బంది అవుతున్న విషయం మీకు తెలుసు· ప్రతి సంవత్సరం ఈ ఇబ్బందులకు గురవుతున్న సందర్భంలో ముఖ్యమంత్రిగారు రెండుసార్లు స్పందించి రిస్క్ తీసుకొని ప్రత్యేకంగా సింగూరు నుండి నీరు ఇవ్వడానికి ప్రయత్నం· చేయడమే కాకుండా నిజాంసాగర్ టెయిల్‌ఎండ్ ఆయకట్టును కాపాడడానికి హైలెవెల్ కమిటీని నియమించినందుకు, కృతజ్ఞతలు తెలుపుతున్నాను· హైలెవెల్ కమిటీ కానిస్టిట్యూట్ అయిన తరువాత నిజాంసాగర్ టెయిల్‌ఎండ్ ప్రాంతానికి ప్రాముఖ్యత ఏర్పడింది· ఈ టెయిల్‌ఎండ్ ప్రాంతంలో ఎక్కువ శ్రీరాంసాగర్ ప్రాజెక్టుక్కు

ముంపుకు గురవుతున్న ప్రాంతం ఉంది కాబట్టి ఇక్కడ రెండు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు గుప్తా ఆలేసాగర్‌లను హ్రా పవర్ కమిటీ రికమండ్ చేశారు· ఇది పూర్తిచేయడానికి ఎంత సమయం పడుతుంది? స్కీము పూర్తిచేయడంలో మీకు ఏమయినా ఆర్థిక ఇబ్బంది వచ్చినట్లయితే ఎటువంటి చర్యలు తీసుకుంటారు? శ్రీరాంసాగర్ ద్వారా ముంపుకు గురవుతున్న ప్రాంతాలను ఆదుకోడానికి నిజామాబాద్ జిల్లాలో 12 ఎత్తిపోతల పథకాలను ప్రారంభించిన విషయం వాస్తవమేనా? ఈ 12 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ ఫండింగ్ ప్యాట్రన్ 50 శాతం రైతులే భరించాలి అన్నారు· రైతుల పరిస్థితి మీకు తెలుసు· మరి రైతుల కంట్రిబ్యూషన్ ప్రభుత్వమే భరించడానికి ఆలోచన చేస్తుందా అని అడుగుతున్నాను·

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన కారణాలు నిజమే· నిజాంసాగర్‌లో చాలినంత నీరు లేకపోవడం వలన, కాలువల రిపేర్ లేకపోవడం వలన కొంత వాటర్ డెవర్షన్ రావడంవలన టెల్‌ఎండ్‌కు నీరు అందని మాట వాస్తవమే· ఒరిజినల్‌గా ఈ టోటల్ ఆయకట్టు క్రింద 2 లక్షల, 31వేల ఎకరాలు సాగు కావాలి· కానీ 1931 నాటికే కేవలం 2 లక్షల పైన కల్టివేషన్‌లోకి తీసుకురావడం జరిగింది· ఇదివరకు 58 టి·ఎం·సి· నీరు ఉండేది· అది 17·6కు పడిపోవడం వలన రిజర్వాయర్ కెపాసిటీ ఫర్‌దర్‌గా రెడ్యూస్ అయి ఎక్కువ అయితే 29·7 టి·ఎం·సి· నుండి 11·8 టి·ఎం·సి· కి పడిపోవడం జరిగింది· 1971లో రిజర్వాయర్ లెవెల్ 4·5 మళ్లీ రెయిజ్ చేయడంవలన 17·6 టి·ఎం·సి మనం రిజర్వ్ చేసుకొనే అవకాశం కలిగింది· గౌరవసభ్యులు సురేష్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, రైతులు ముఖ్యమంత్రిగారిని కలిసి, ఈ 30వేల ఆయకట్టుకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయకపోతే, రైతులు తీవ్రమయిన ఇబ్బందులకు గురవుతారని మనవిచేసినప్పుడు ముఖ్యమంత్రిగారు ఒక రైతుగా వారికిఉండే ఆవేదనను అర్థం చేసుకొని ఆ ప్రాంతానికి కావలసిన సదుపాయం చేయడంకోసం ఒక హ్రాపవర్ కమిటీని వేయడం జరిగింది· అందులో ఇంజనీర్లు, టెక్నికల్ పీపుల్ సభ్యులుగా వున్నారు· వారు ఆ ప్రాంతాన్ని సందర్శించి , ప్రాజెక్టు, స్కెట్చు చూచి అక్కడ ఉండే ప్రజా ప్రతినిధులతోనూ, రైతులతోనూ సంప్రదించి ఆ రిపోర్టు కొద్దిరోజులలో సబ్మిట్ చేస్తారు· గౌరవసభ్యులు ఇంకొక విషయం మనవిచేశారు· ఆ ప్రాంతంలో 12 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు ముఖ్యమంత్రిగారు అనుమతి ఇవ్వడం జరిగింది· ఫండింగ్ ప్యాట్రన్ 50 శాతం టోటల్ స్కీములో ప్రభుత్వం భరిస్తుంది· టోటల్ 14 కోట్లు అవుతుంది అనుకొన్నారు· మిగిలింది రైతులు పెట్టుకోవలసి ఉంటుంది· ఆ ప్రాంతంలో వున్నవారు రీహేబిలిటేషన్‌లో వున్న పేద రైతులు వున్నారు· కాబట్టి అక్కడ ఉన్న కొంతమంది పేదరైతులు ముందుకువచ్చి ఒకటిన్నర కోట్లు భరిస్తామని అన్నారు· మిగిలిన 4·5 కోట్లు ప్రభుత్వం ప్రాజెక్టు ఖాతాలో జమకట్టి ఈ· కార్యక్రమం చేయించడానికి ఆమోదించిందని సంతోషంగా చెబుతున్నాను·

Sri K.R. Suresh Reddy:- Speaker Sir, it is a major decision which has been announced, Sir..నిర్ణయాన్నికి గురవుతున్న తెలంగాణా ప్రాంత రైతులను ఆదుకోడానికి, ముఖ్యమంత్రిగారు 4·5 కోట్లు శ్రీరాంసాగర్, ముంపుకు

గురవుతున్న వారిని ఆదుకోడానికి నిర్ణయించినందుకు, నిజాంసాగర్ ఆయకట్టుదార్ల తరఫున ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను·

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– ప్రభుత్వం తరఫున సురేష్‌రెడ్డిగారికి, రెవెన్యూ తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాను·

శ్రీ పి· నారాయణరెడ్డి (మెదక్):– చాలా సంతోషం· ముఖ్యమంత్రిగారు స్పందించి నిజాంసాగర్, ఘనపూర్ ఆయకట్టుకు సంబంధించి పవర్ కమిటీ వేశారు· వాటి విధులేమిటి? నిధులేమిటి? చెప్పలేదు· ఇది వేసి కూడా 4 మాసాలవ్వైన అయింది· మెదక్ జిల్లా కలెక్టరు ఆఫీసులో ఒక మీటింగు కూడా ఈ కమిటీ జరిపింది· ఆ మీటింగ్‌కు అటెండ్ అయ్యాము· ఇంతవరకు ప్రొసీడింగ్స్ రాలేదు· ఈ మధ్యనే ఘనాపూర్ ఆయకట్టుకు 4సార్లు నీరు వదిలిపెట్టారు· అందుకు ముఖ్యమంత్రిగారికి, మునిసిపల్ మంత్రిగారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, కమిటీయొక్క విధులు, నిధులను గురించి చెప్పవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– పవర్ కమిటీవారు ఆల్‌రడీ ఆ ప్రాంతాన్ని విజిట్ చేశారు· పర్యటించిన ఆ పవర్ కమిటీవారు అక్కడి గౌరవసభ్యులను కూడా కలుసుకోవడం జరిగింది· Keeping in view the position, the Government have constituted a high level expert committee on 7.10.1993, headed by Engineer-in-Chief, Irrigation, Command Area Development as the Chairman and with the following members:

Chief Engineer, Minor Irrigation.
Chief Engineer, Major Irrigation,
Chief Engineer, Investigation,
Additional Director, Agriculture.
Director of Ground Water Department,
Executive Director, A.P. State Irrigation Development Corporation.
Prof. I.B. Subba Rao, Director, Research, A.P. Agricultural University, and

Superintending Engineer, Irrigation Circule, Nizamabad.

ఈ సభ్యులందరూ, ఆ ప్రాజెక్టు సైట్‌ను మాచి, ఆ ప్రాంతంలో వున్న రైతులను, ప్రజా ప్రతినిధులను కలుసుకోవడం ఈ టెరమ్స్ అండ్ కండిషన్స్ చెప్పడం జరిగింది· అవి ఏమిటంటే,

(1) to assess availability of Manjira Water at Ghanpur Ayacut and Nizamsagar Reservoir and Ground Water Potential in the Ayacut of these two schemes,

2) to assess availability of water in Godavari River for supplementing inflows in Nizamsagar Canal system or directly supplying to the tailend area of Nizamsagar Ayacut,

3) to suggest modified localisation and cropping patterns under Ghanpur Project and Nizamsagar Project taking into consideration the availability of water from various sources including Singoor Reservoir.

4) to suggest measures for conjuctive use of ground water and economically viable schemes for lifting Godavari Water for supplementing requirements of Nizamsagar Ayacut, and

5) to suggest other medium term and long term measures for stabilising ayacut under Ghanpur and Nizamsagar Projects. 9·50 ఉ·

అలాగే నిధుల గురించి అడిగారు· నేను అప్పుడే మనవిచేశాను· ప్రాజెక్టు యొక్క టోటల్ కాస్ట్‌లో 50 శాతం ప్రభుత్వం భరిస్తుంది· మిగిలిన 50 శాతం పెద్దరైతులు ముందుకు వచ్చి రు·1·5 కోట్లు భరిస్తామన్నారు· మిగిలిన 50 శాతంలో రు·4·5 కోట్లు ప్రాజెక్టు అకౌంట్స్‌కు జమచేయడం జరుగుతుంది·

శ్రీ పి· నారాయణరెడ్డి:– ఇది అంతా బాగానే ఉంది· ఈ ప్రాపవర్ కమిటీ కానిస్టిట్యూట్ అయి 6 నెలలు అయింది మీరు చెప్పిన ప్రకారం· ఈ ఆరు నెలల్లో ఒకే ఒకసారి మెదక్‌లో కలెక్టర్ ఆఫీసులో మీటింగు పెట్టబడింది· మరి మీటింగు పెట్టిన తరువాత నేను సర్పంచ్‌గా ఉన్నప్పటి నుంచి చూస్తున్నాను· మీటింగు యొక్క మినిట్స్ మీటింగుకు అటెండ్ అయిన సంబంధిత ఎం·పి·లు, ఎం·ఎల్·ఎ·లకు పంపవలసి ఉంది కాని వారు అలా పంపడం లేదు· ఇంతవరకు పంపలేదు· మరి ఆఫీసులో స్టాఫ్ లేరా? ఇ·ఎన్·సి·గారి కార్యాలయంలో స్టాఫ్ లేరా? ఇది నాకు అర్థం కాదు· లేకపోతే, ఎం·ఎల్·ఎ·లు, ఎం·పీ·లుకు మినిట్స్ కాపీలు ఎందుకు పంపాలనా? ఇప్పుడు పంపడం కాదు· అడిగి తెప్పుకునే కర్మ ఏమిటి? మీటింగు అయి నెల అయిపోతుంటే, ఇప్పటికి మీటింగు యొక్క మినిట్స్ లేవు· ఎం·ఎల్·ఎ· లకు ఆ మీటింగుయొక్క మినిట్స్ పొందే అర్హత లేదనా?

